# చదరంగం

## 1

" జీవితమే ఒక నాటకరంగం " అనేపాట వింటున్నది మీనా. ఖాను పత్రికలన్నీ సద్ది లేచింది.

" వెళ్తాను మీనా, నేను తీసికెళ్లిన వీక్లీలన్నీ తెచ్చేశా. నానెల్ చదివాను బాగున్నది.

' అప్పుడే, వచ్చి పది హేను నిమిషాలన్నా కాలేదు. రికార్డ్ బాగాలేదా? తీసేస్తున్నాలే, పోనీనీకునచ్చిందే విందాం కూచోమరీ. యెప్పుడూ వనే.

" సుడిగాలిలో యెగిరే పతంగం " ఆ వుపమానం బాగున్నది. జీవితమే ఒక చదరంగం అని ముగిస్తే యింకాబావుండేదిది ఆ గీతం. "

' యతి ప్రాసలు కుదరాలని చూస్తారు. రంగభూమి అని ముంన్షీ ప్రేమచంద్ పెద్దనవల వ్రాశారు. చదరంగభూమి అన అనలేదే " రికార్డ్ ఆపేసింది మీనా.

"అనలేదుగానీ మీనా ఒకళ్ళ ఆట ఒకళ్లు కట్టస్తుంటే ఆది అర్థమైతే సరిగ్గా సరిపోయింది అనుకుంటారు. పోనీనీకు యతి ప్రాసలూ ఛందస్సూ గావాలంటే ' జీవితమే ఒక పావులరంగం అని పాడుకోవచ్చు.

' అది మరీ అర్థం లేని సమాసం "

' కాదు కాదు మనుషుల్ని పావులు జరిపినట్టు జరుపుతూ పావుల్ని వాడుకున్నట్టు వాడుకుంటారు. వారికీ మనసు వుం

టుంది అనుకోరు. పెళ్లాం ఆట మొగుడు కట్టిస్తాడు. తల్లిఆట కొడుక్కట్టిస్తాడు. నేను స్వయంగా చూసే చెపుతున్నా. ఒక్కొక్క వ్యక్తి "షా" అన్నాడంటే రాజుని తప్పించే మార్గమే వుండదు. ఒకవేపు జరిపితే శకటు చంపుతుంది. ఒకపావు అడ్డంతీస్తే యేనుగు చంపుతుంది. వెనక్కు ఒక్కగడి నడిస్తే గుఱ్ఱం మింగేస్తుంది. జీవితంగూడా అలాగేవుంటుంది. తప్పించు కోటం రావాలి.

## 2

కనకమ్మా భర్త కమలాకరం గారూ చదరంగం ఆడుతున్నారు. కొడుకు సురేష్ నిలబడి చూస్తున్నాడు. యెత్తులు వేస్తుంటే తండ్రి ఆలోచించి వేస్తున్నట్లు తోచదు సురేష్కి తల్లి కనకమ్మే ఆలోచించి నిదానంగా యెత్తులు వేస్తున్నది. ఆమె పావులుచావటం లేదు. తండ్రి మంత్రి పోయినాడు. శకటు చచ్చింది. గుఱ్ఱం పెద్దగా యేం చేయలేదు. ఒకటే తొందర తండ్రికి. ప్రత్యర్థి ఆటకట్టిద్దామని గూడా ఉండదేమో. ఆటలో ఆసెస్టీ యేమిటీ. గెలుపేముఖ్యం. తండ్రికి యిగో. గొప్పలకి పోతాడు.

అయి పోయింది. తండ్రి ఆట కట్టింది. మిగిలిన ఆస్తి భార్యపేరపెట్టి "అది స్త్రీ ధనం" అన్నాడాయన. చేతులెత్తేశాడు. వడ్డీకిడబ్బు అందించినవారు యేమీచేయలేక పోయారు నిదానంగా ఆయన పిల్లల రక్తం పిండి వసూలు చేయచ్చులే అని వెళ్లిపోయారు.

తల్లి కనకమ్మ గర్వంగా చూసింది. కూతురు పెళ్లి అంత అర్భాటంగా చేయక పోతేనేం, ఉన్నదానితో సరిపెడదామంటె నన్ను లెక్కచేయలేదు. కలవారింటి కోడలౌతుందట మన అమ్మాయి, అందుకని దబ్బకాయఅంత లడ్డు కట్టించారు. కె జీ బియ్యం పద్దెనిమిది రూపాయలు. సన్నబియ్యపన్నం విస్తళ్ళలో తోడితే, తిన్నంతతిని పారేసినంత పారేశారు పెళ్ళి వారు. పెళ్లి ఖర్చులు తడసి మోపెడైనై అప్పు తీర్చలేక అప్పులు యిచ్చినవాళ్ళ చేతికి చిక్కితే నే చెప్పిన సలహామీద ఒడ్డునబడి మనింట్లో మనమున్నాము. కష్టాల్లో ఉన్నవాళ్ళెవరో నగలు సగంధరకు అమ్మేసు కుంటున్నారని అన్నారు. కొనద్దు అన్నా వింటేనా? అప్పుతెచ్చి నగలుకొని పెద్దకోడలు వంటిమీద పెట్టారు. అది వాళ్ళవాళ్ళకిచ్చే సింగారొక్కటే యెవరూ చూడకుండా ఇచ్చావు అని బుజువుచేసి నిత్యే పంటలు పండ లేదు. యిబ్బందుల్లో వున్నాము. ఇల్లు వేలం పడుతుంది. పన్ను కట్టాలి అని మొత్తుకుంటే యిచ్చాను" అంటుంది కోడలు అంతా నాటకం నగలన్నీ కాజేశారు వియ్యాలవారు. " అని తల్లి దండకం చదివితే తండ్రి చిటపటలాడి పై బట్ట దులుపుకుంటూ వెళ్ళిపోయాడు.

## 3

తండ్రి పోటవిు చూసినప్పటి నించీ సురేష్‌కి తల్లితో వాద రంగ మాడటానికి భయం. భలేమెత్తు లేస్తుంది. ఆమెపాపల్లో ఒక్కటీ చావదు. మహా అయితే పోటంటు చస్తుంది. కాని తల్లే అహ్వానించింది. తల్లి చెల్లెలు భర్త కృష్ణాపుష్కరాలకు వెళ్ళి కృష్ణలో స్నానం చేస్తూ కొట్టుకు పోయినాడు. ఆ చెల్లెలు

తరుచూ అప్పవద్దకి వస్తుంది. అప్పకివంట గదినుండి విముక్తి గలిగిస్తుంది. తల్లికి విశ్రాంతి చిక్కగానే సురేష్ మీదికి దాడి చేసింది. తనకుచదరంగం సరిగారాదు, సాధనాలేదు. యెత్తులూ రావు, నేర్వాలి. ఇంకా ఓనమాల్లోనే వున్నాడు.

బల్లమీద పావులమర్చి కూర్చునారుద్దరూ. ముందుతల్లి మూడు యెత్తులు వేసింది. బంటుని ఒక్కగడి పైకి జరిపి, వెనకాలి శకటునురానిచ్చి బంటుపక్కన నిలిపింది. అదిరెండవ యెత్తు, మూడవయెత్తు గుఱ్ఱపెత్తు, బంటుకి యడమవేపు నిలబడింది గుఱ్ఱం.

"వుద్యోగంలో చేరావుగా. ఇహపెళ్లాడి పిల్లా పాపాతో జీవితంలో స్థిరపడాలి." అన్నది అది చిన్నయెత్తు, అంటే తనను మరొకస్త్రీకి బానిసగా చేయాలని చూస్తున్నది. సాటి ఆడదాని మీదెంత ప్రేమా! అని నవ్వుకున్నాడు సురేష్.

తనముందు మగవారిద్దరూ అప్పుడే చంద్రకాయ్య రంగులోవున్న యిద్దరు స్త్రీలకి కట్టబడ్డారు. ఆండకాయ్యలు రెండూ తల్లివేపువే. వాళ్లవూరే. గమనిస్తే ఒకవూరివారికి ఒకే అలవాట్లూ స్వభావమూ వుంటాయి. బెర్నార్డ్‌షా అదేఅన్నాడు వారు మాట్లాడుతుంటే విని యేవూరివారో చెప్పచ్చు.

చూస్తే తననుగూడా తాడతో కట్టిసేట్టున్నది తల్లి తాను గెలవాలి లేదా తప్పించుకోవాలి. గత్యంతరం లేకపోతే అవినీతికి పాల్పడి అయినాసరే గెలవాలి.

రెండోయెత్తు "పిరాట్లవారమ్మాయి బాగా చదువుకున్నా సంసార పక్షంగా వుంటుంది. మడీ దడీ తెలుసు. వంటవచ్చు

యెమ్మే పాసు అయిందంటే యెవరూ నమ్మరు. బొట్టూ కాటికా చుట్టచుట్టుతుంది. వంటినిండా కొంగు కప్పుకుంటుంది. "

సురేష్ ఒకపావు జరిపాడు గుఱ్ఱపెత్తు. గుఱ్ఱం పావుల మీదుగానే యెత్తువేస్తుంది. " అంటే మీ వూరమ్మాయేనా ? నీ తమ్ముడిషడ్డకుడి కూతురు. మెల్లకన్ను యెత్తుపళ్లూ, శ్రీ కృష్ణునిరంగూ. " అని తలొంచుకుని నవ్వుతూ, రెండోయెత్తు యేది వేయాలీ అని చదరంగం వంకే చూస్తున్నాడు.

తల్లి విశాలంగా నవ్వింది. " వియ్యంకుడు సబ్ జడ్జి చేస్తున్నాడు. అన్ని మర్యాదలు చెల్లిస్తారు. వాళ్ళమ్మాయి సంగతి వాళ్లే చూసుకుంటారు. వేడుకలు చేస్తారు. అన్నీ మన ఆచారాలే. " అన్నది.

" అప్పుడే గెలిచే యెత్తులు ఆలోచించి వుంచుకున్నదే. " అనుకున్నాడు సురేష్ మెల్లిగా బంటుజరిపాడు చివరిది.

" అప్పుడే యేం పెళ్లీ ? నాకు పాతికేళ్ళన్నా రాలేదు. " అంటుం అంత గొప్పింటి బిడ్డ, వేరుబడితే మేలురాదుగదా ! నీకు అనుకూలంగా వుంటుందా? బాగా ఆలోచించుకో దేమో, మాటివ్వ వోకు. ఇంకోసంబంధం కాళ్లకాడి కొస్తుందేమో. జిల్లా జడ్జీ తనకూతుర్నిస్తానంటూ కాళ్లకాడి కొస్తాడేమో. కాళ్లకాడి కొచ్చినబేరం కాశీ బోయినాడు. పొరపాటు చేశానే అనుకుంటా వేమో ! " మూడవయెత్తు మంచిది వేయాలని చూస్తున్నాడు సురేష్.

బాగా దెలిసిన వాళ్లతో సంబంధం కుంచిదిగాదూ. వాళ్లప్పుడే" మధ్యవర్తిద్వారా, కూ ప్పారు కబురుపెట్టడ మైపో యింది. " అని చెయ్యితీపి పావునే చూసిందితల్లి.

" నాన్నేమన్నాడూ. అయన మనస్సులో యేమున్నదో తెలుసుకోవద్దూ? ఇంటికి పెద్దగదూ ! " మంత్రిని జరిపాడు.

" అందరికంటె తాటిచెట్టు పెద్దది. పెద్దకొడుకు పెళ్లి ఆయన నిర్వాకమేగా. అన్నీ నమ్మి, పనీ పాటరాని, మర్యాదలు తెలియని దాన్ని యింటికోడలుగా దెచ్చి నానెత్తి నెక్కించారు. దానికన్నీ నేనే చేయాలి. ఒకరోజు పడకవేస్తి నా, వంట చేస్తుందిచూడాలి. ముందు చారు దుంపలు నీళ్లలోపోసి గిన్నె పొయ్యిమీద పెడ్తుంది. దుంపలు కడగనన్నా కడగదు. వంటారాదూ, వార్పూరాదు, తిండికి తిమ్మరాజూ, పనికి పోత రాజూ, యేమన్నా అంటినా! ధగ్గూ ఫిట్టూ ధడా ఆయాసమూ అన్నీ ఒకేసారి వస్తాయి. అని యాసడింపుగా చూసింది. సురేష్ నవ్వాడు తల్లి టకారానికి బదులు తకారం వాడుతుంది.

" సొగదీసి అన్నం తినిపించాలి. ' నామొగుడుద్యోగం చేస్తున్నాడు. నేనూ పిల్లల్ని కంటున్నాను. యేమి తప్పు చేశావు. " అని ముసుగు తన్నుతుంది. " అని తల విదిల్చించి మెటికలు విరిచింది. మూతి విరిచింది, పెదిమలు విరిచింది.

అదెప్పుడెల్లిన లేదు సురేష్. అయినా విసుగు పైకి చూపక నవ్వుతూ పావు జరుపుతూ, వరౌకా మె? అని ప్రశ్నార్థకంగా చూశాడు.

నీదంతా గడుస్తనం, మరొకామె ఉద్యోగం వెలిగిస్తున్నదిగా. సెలవు లేదు అని సాకు చెపుతుంది, యంత్రంలాగా యేదో అందించి పారిపోతుంది. నిలబడి అందించాలి ఆ ఉద్యోగం మానేయ్! పిల్లల్ని చూసుకో, వాళ్ళు నాకు అలివిగావటం లేదు, ఇంట్లో నిలవరు, అంటే నవ్వ, బతుకెట్టా మరి కూడెట్టా? అని పాట పాడుతూ చేతి సంచీ ఊపుకుంటూ వెళ్ళిపోతుంది, బాగా బాధ వెల్లడించింది తల్లి.

ఈమెకు రెండోదీ నచ్చలేదు అనుకున్నాడు సురేష్. ఈ లెక్కన చూస్తే తను తప్పించుకోవాల్సిందే లేదా గెలవాల్సిందే, సరీగ్గా ఆడాలి చదరంగం.

నువే అన్నాడు తల్లివేపు చూస్తూ.

## 4

మంత్రీ యేనుగూ శకటూ జాగర్తగా జరుపుతూ బంట్లను అడ్డుంచి, గుఱ్ఱం కావలా పెట్టి మెల్లిగా పావులు జరుపుకొస్తు యెత్తులేస్తు గెలుచుకొస్తున్నాడు సురేష్. అవకాశం వదులుకోకుండా తల్లి పావుల్ని చంపి నేలమీదుంచుతున్నాడు.

వీడికి యెత్తులూ, పావులు జరపటం బాగానే వచ్చె, యేమో అనుకున్నానూ వీడిని గెలవనీయగూడదు, వీడి రాజు గుఱ్ఱపెత్తు వేశాడప్పుడే, తప్పించుకున్నాడు గూడానూ అని గమనించింది తల్లి. ఇద్దరూ రాజుకి షాపెట్టాలని ఆట కట్టించాలని చూస్తున్నారు.

ఇవాళ నిశ్చయ్య తాంబూలాలు పుచ్చుకుందాము, మంచి

రోజు, అయినవాళ్ళు నలుగురు పెద్దలూ అందారు అని వియ్యంకుడు వచ్చి చెప్పి వెళ్ళాడు అని తల్లి అంటుండగా,

సురేష్ నవ్వి, నీ రాజును కాపాడుకో ముందు అన్నాడు.

తల్లి తన రాజును తప్పించలేకపోయింది. ఒక బంటుకి ఒక బంటు కావలా వచ్చి, గుఱ్ఱపెత్తు వేసిన రాజును చంపటానికి వచ్చాయి. ఒక వేపున శకటు, ఒక వేపున మంత్రీ వెనుకకు జరిగే చోటు లేదు, తన యేనుగే అడ్డున్నది వెనుక.

తల్లి ఆట కట్టించానని నవ్వుతూ లేచాడు సురేష్.

తన కొడుకు చాటు వ్యవహారం సాగించి చేటు తెచ్చాడని అమ్మలక్కలు నవ్వుతూ చెప్పగా బాధపడింది కనకమ్మ. తను నిర్ణయిస్తున్న సంబంధం తప్పించాలనే అలా చేశాడని గువ్వుమనటంతో, యేమి చూసి వరించాడు దానినీ? తిడికి మొహం వాచి వున్నదేమో! అని అక్కసు వెళ్ళగక్కింది.

నీ అయ్యే యస్ తగలబడా, రత్నంలాంటి సంబంధం తిరిగిపోయిందే అని వంటింట్లో విసుగ్గా అన్నది కనకమ్మ.

కులం లేని మనిషేమో, లేచిపోతుందేమో! గుణం తక్కువ మనిషేమో అని ఊహించింది. అది వెళ్ళిపోతే తన కొడుక్కి మరో సంబంధం చూసి చేద్దామని ఆశించింది. ఆ మనిషి స్వశాఖ మనిషేనని తెలిసి, అలా యెలా లోబడుతుందీ? అని విడ్డూరపడింది. అది వాడిని వదిలేసి పోకపోగా పిల్లల్ని కంటున్నదని లోకం కోడై కూస్తే, శాస్త్ర ప్రకారం యేమీ చేసుకోలేదు. ఆ పిల్లలు పైకి వస్తారా? అని సందేహించింది. యేమైనా తన కొడుకు ఆ మనిషి అనే పావును జరిపి తన ఆట

కట్టించాడు. అదేదో ట్రైనింగట, లండన్ వెళ్ళాడు, మనిషి అందలేదు.

5

అత్తగాని అత్త? అని పొడుపుకథ పొడిచింది మనోరమ. ఆమె అంధ, అంధుల వెళ్ళే బడికి వెళ్ళింది, బ్రెయిలీ నేర్చింది, కథలంటే యిష్టం, పొడుపు కథలంటే మరీ యిష్టం, వినగానే పట్టుబడతాయి మనోరమకి.

ఉమ్మెత్త అని నవ్వింది శిరీష. తల్లికి పనిలో సాయ పడకుండా తప్పించుకోవాలని చూస్తుంది శిరీష. యెత్తులు వేస్తుంది, సాయపడుతుంటే కంటి యెదుటనించి పోనీయకుండా పని చెపుతుంది తల్లి.

పండుగాని పండు?

తలపండు లేదా విభూతిపండు.

కర్రగాని కర్ర?

జీలకర్ర.

సురేష్ బిజీగా ఉన్నట్టున్నాడే? అన్నది మనోరమ.

కళ్ళు తెప్పిస్తానన్నాడు మామయ్య, అందుకనడిగాను శిరీషా! యెక్కడా అడుగుల చప్పుడు వినరావటం లేదు అన్నది. పెద్ద కళ్ళు తిప్పింది.

అత్తగాని అత్తతో శత్రంజ్ ఆడుతున్నాడు. ఇద్దరికీ ఆటవచ్చు, యెత్తుకు పైయెత్తు వేస్తు ఒకళ్ళనొకళ్ళు ఓడించా లని చూస్తున్నారు. మా అమ్మ కేక వేస్తున్నది, పోతాను

మనూ, తిట్టులోంచి కొట్టేదాకా వస్తుంది, అదుగో వచ్చేస్తున్నది. అదుగో చేతులో చీపిరీ మళ్ళా వస్తా అని పరుగుదీసింది శిరీష.

యేదో డబ్బు పారేస్తు వుంటే, పడివుంటారు గదా అనుకుంటే, యీ అత్తగాని అత్త తెలివిగలదే, కూతుర్ని జరుపుతూ యెత్తులేస్తున్నది. ఇంట్లోకి కావాల్సిన కిరాణా అంతా నాచేత తెప్పిస్తున్నది. ఈ నెల వెచ్చాలన్నీ నే తెప్పించినవే, నేనేం కోర్టులో గుమాస్తానా? ఆఫీసర్ని గదూ! వాళ్ళ ఊళ్ళోనే ఉండలేరూ? అని సురేష్ చిడిముడి పడుతుండగా తల్లి గుర్తొచ్చింది. ఆమె చదరంగం ఆడటం మానదు. చూస్తే యీమే శతరంజ్ ఖిలాడీలాగే ఉన్నది అనుకున్నాడు సురేష్. నా ఖర్మ, ఆడవాళ్ళతోనే ఆడాల్సి వస్తున్నదే! చిత్రం! అని నవ్వుకున్నాడు.

తన పాచిక పారటం లేదని గమనించింది అత్త పున్నమ్మ. మనుషులమీద స్వారీ చేయాలి అదీ కోరిక. చేతులూ నోరూ జాడిస్తు, ఇంట్లోక్కావాల్సినవన్నీ తెప్పించుకోవాలి. కపరమంటే ఆషామాషీ గాదు, హాట్‌హూట్, ధాం ధీం అని అరిచింది. ఉల్లిత్తులాగా యెగిరింది. కూతురు మాధురి కిమ్మనలేదు. బెల్లం కొట్టిన రాయిలాగా కూచున్నది. చూస్తు ఊరుకుంటుంది.

దీనికి వాడిని వంచటం చాతగాలేదు. బ్లాక్‌మెయిల్ చేయాలి. అదీ చాతగాదు అని విసుక్కున్నది పున్నమ్మ.

పున్నమ్మత్త ఆట కట్టించాను గదా. 'చెక్' అన్నాను. యింక రాజును కాపాడుకోలేదు అనుకున్నాడు సురేష్.

పున్నమ్మత్త చెల్లెలు పేరు భూషణమ్మ వారిది పల్లెటూరు కురుమద్దాలి. ఆమెకో కూతురు, భర్తను కోల్పోయింది.

ప్రమాదంలో పోయాడు భర్త. పల్లెలో తోచదు, ఆస్తి దఖలు పడింది, పట్నంలో వున్న పెత్తల్లి పున్నమ్మను చూడవస్తుంది పున్నమ్మ చాలా గారం చేస్తుంది, ఆ కూతురు రెండు చేతులా ఖర్చు చేస్తుంది. స్వేచ్ఛగా తిరుగుతుంది, పున్నమ్మ వెంట వుండాలి, ఆ అమ్మాయి సురేష్‌ని చూసింది, సురేష్ అందించిన చనవు తీసుకున్నది. అతను మచ్చిక చేశాడు, ముద్దు వచ్చినప్పుడే చంకకెక్కవలె అనుకుని సురేష్‌ని కలుసుకునే మార్గాలన్నీ కనిబెట్టింది.

పున్నమ్మ యీ పిల్ల అందకుండా యెటో పోతున్నదని చూసింది. తనతో సావాసం సన్నగిల్లించే అని గమనించింది. కూపీలాగితే పరాయివాడూ గాదు, కొత్తవాడూ గాదు. సురేషే, వుడికిపోయింది పున్నమ్మ.

నేరని పిల్లను భ్రష్టు పట్టిస్తున్నాడని దండోరా వేసింది. అదంతగా చెరుపు చేయలేదు, ఫలించనూ లేదు.

ఆ పిల్ల ఆస్తి లాగాలని చూస్తున్నాడు. దత్తు చేయించి లాక్కొని తోలేస్తాడు అని టామ్ టామ్ వేసింది.

ఆ నూతన ప్రేమికులు విడిపోకపోగా అయిదంతస్తుల సౌధంలో ఒక భాగం తీసుకుని వుంటున్నారని వాదు పుట్టింది.

బట్టల షాపులో అందితే నిలేసింది, కూతురు మధురం, మధురంగా నవ్వుతూ వాడే పెట్టుకుంటున్నాడు, అద్దె పదహారొందలు, ఆ భాగం చూసింది వాడే అన్నది.

వీళ్ళిద్దరి ఆటా కట్టించలేకపోతున్నానే, ఇది నాకోసం రావటం లేదు అని మధనపడింది పున్నమ్మ. దీని తమ్ముడిని

జరిపి మంచి యెత్తు వేశాననుకుంటే, సురేష్ బావా! నీకు బాగా పరపతి ఉన్నది, పెద్ద జాబ్ చేస్తున్నావు, నాకు మార్కు లేయించు, పాసు చేయించు, యీ బీకామ్ ఒడ్డు పట్టటం లేదు, అని జిగురులాగా అతుక్కుని, శకటులాగా నేరుగా వెంటబడితే, సురేష్ వాడిని ఆడవాళ్ళు నడిపే బాంక్‌లో క్లర్క్‌గా యిరికించాడు. వాడు నౌకర్‌లాగా వాళ్ళు చెప్పినవనల్లా చేస్తున్నాడు అనుకుని మరో పావును జరపాలని వెళ్ళింది. కూతురు మాధురి వద్దకు వెళ్ళి తీయగా మాట్లాడుతూ, వంట చేసిపెడుతూ పెటకం పెట్టి వచ్చేసింది పున్నమ్మ.

## 6

మధురం సంగతి మాధురికి తెలుసుగానీ, తల్లి పున్నమ్మ పెట్టి వెళ్ళిన పెటకం మరీ కటువుగా ఉన్నది. హర హరా శివ శివా అని మనస్సులోనే అనుకుని చెవులలో వేళ్ళు పెట్టుకుని గోక్కున్నది మాధురి. కటువైన మాటలు మార్మోగినై.

మధురం డబ్బు ధారాళంగా ఖర్చు చేస్తు వాడు వేసే యెత్తులకు లొంగి అందిస్తున్నది. అంతటి ఆఫీసరూ అదెట్లా ఆడమంటే అట్లా ఆడుతున్నాడు. దూరానికి బదిలీ చేయించుకోమని పదివేలా చేతికందించిందట మధురం, అది పడిపోతున్నది, నేను చూడటానికి వెళ్తే గోద్రెజ్ బీరువా తీసి, కొత్త చీరలన్నీ చూపించింది. నువ్వు మన్నుదిన్న పాముల్లే కూచోనా కెందుకూ? కందకు లేని దురద కత్తిపీటకా? అని ముక్కు నలుపుకుని గూడెగరేసి వెళ్ళిపోయింది తల్లి.

మాధురి యింటి యజమానురాలు గడుసుమనిషి.

ఈ పిల్ల లేచొచ్చిన బావతల్లే ఉన్నదే. నా కొడుకునూ వంచేట్టున్నది, వాడు దీనివంకే చూస్తున్నాడు అనుకుని యిల్లు ఖాళీ చేయి అమ్మాయ్, మేడలేసుకోవాలి, నా కూతురు పురిటికి వస్తున్నది అని మూడు పావులు జరిపి షాపెట్టింది.

చేతయీ చేతకాకుండానే, బంటును జరుపుతూ యేనుగును రాజును రక్షించేందుకు తేవాలని చూస్తు, బంటును చావనిచ్చి అడ్డం లేదని సంతోషించింది మాధురి. రాజు పక్కకి జరగచ్చు, తన యేనుగతో యింటావె బంటును చంపచ్చు, కాని దానికి శకటు కావలా ఉన్నది.

ఇంటద్దె పెంచాలనేమో యెత్తులు వేస్తున్నదీ? అనుకున్నది. అంత పెద్ద భాగమేమీ కాదది, తలుపులేసుకోవాలి, గాలి రాదూ, వీధి యెదురూ, ఇంటి చుట్టూ మామిడి చెట్లవల్ల దోమలూ.

సంధ్యా సమయంలో గుడికి వెళ్ళింది మాధురి.

పూజారి గోవిందయ్య, యేమమ్మా! రావటం లేదూ? దేముడు నీ మొరాలకించలేదనా? నమ్మకం తగ్గిందా? అని హాస్యమాడాడు.

మాధురి నీరాజనం పళ్ళెంలో రెండు రూపాయల నాణెం వేస్తుంది. హుండీలో రూపాయునాణెం వేస్తుంది.

అరటిపళ్ళు నాలుగూ, కొబ్బరికాయా పళ్ళెంలో వుంచింది మాధురి. డెభ్బై యేళ్ళ పూజారీ దేముడల్లే తోచాడు.

ఆలకించకపోగా, బాబుగారూ! ఇరకాటాన పెడ్తున్నాడు. ఇల్లు ఖాళీ చేయమని ఇంటావె పూదర పెడ్తున్నది, ఇళ్ళేవీ?

వెతికాను గానీ, చిన్న భాగం చౌకగా దొరకలేదు. రెండువేలు అద్దె చెపుతున్నారు, గుళ్ళో నిద్రా సత్రా భోజనం చేయాల్సి వచ్చేట్లున్నది అని కొంగుతో కళ్ళు అద్దుకున్నది. వేసిన యెత్తు మంచిది, రాజు బతికాడు.

అద్దె యెంత యివ్వగలవు తల్లీ! నేను చూపించగలనేమో చూస్తా అన్నాడు గోవిందయ్య.

వెయ్యి వరకు యివ్వగలను అంతకంటే పెట్టలేను అని ముక్కు నలుపుకున్నది.

ఈ భాగ్యానికి దిగులు పడాలా తల్లీ! మా పక్కభాగంలో ఉండమ్మ, ఇల్లు నాదే, ఈ గుడి ప్రహరీ వెనకవేపు చిన్న గేటున్నది, అవతలే యిల్లు, మొన్ననే పక్కభాగం ఖాళీ అయింది. అన్ని వసతులూ ఉన్నాయి. కుడి ఆవరణలో కొళాయి ఉన్నది, ఆ నీళ్ళు పట్టుకొచ్చుకుని వంటకు వాడాలి. దొడ్లో బావి నీరు తక్కిన అన్నిటికీ వాడుకోవచ్చు. నీరు చవకలు, అందుకని కొళాయి నీరు అన్నాడు దయగా. ఇంత త్వరగా మంచి అద్దె యిచ్చే మనిషి అందుతుందని ఆశించలేదాయన, మొత్తానికి దేముడున్నాడని సంతోషించాడు. నైవేద్యం కానిచ్చి, హారతిచ్చి, శఠగోపరం పెట్టి, ప్రసాదమిచ్చి పంపాడు.

## 7

ఇంటికెళ్తే, ఇల్లు ఖాళీచేసి వెళ్ళిపోయింది మాధురి. వెళ్ళకమ్మాయ్, ఒక నెల అద్దె యిచ్చి వెళ్ళాలి. ఒక నెల ముందే చెప్పాలి, అంటే లెక్కచేయక, నువే యిల్లు ఖాళీ చేయ

మని వత్తిడితెచ్చావు! అదులవంచి, వెళ్లిపోయింది, పెద్దదాన్ని గదా, నన్ను ఖాతరు చేయలేదు, కారొకటి తెచ్చి అందులో అన్నీ వడేసి పిల్లల్ని యెక్కించి వెళ్లిపోయింది," అన్నది యింటామె.

'అలావేసిఉంటుందా మాధురి! అనుకున్నాడు సురేష్ 'ఈ యింటామెగూడా ఖిలాడీయేమో యెత్తువేస్తున్నాదేమో! అనుకున్నాడు.

"యెక్కడుంటున్నదీ?" అన్నాడు.

"యేమో కనుక్కోవాలి. అద్దె లాక్కొచ్చుకోవాలి పూరీ జగన్నాధాలయానికి వెళ్తే దర్శన మౌతుంది. మొక్కటానికి వస్తుంది అదొక యెత్తు," అని కోపంగా చూసింది,

ఒకక్లూ యిచ్చింది గదాఅని సంతోషించి, వాడిపోయిన మొహంపెట్టి పర్సుతీసి అద్దె చెల్లించి, రసీదిమ్మని పర్సులో పెట్టుకుని వెళ్లి జీప్ చక్రం పట్టాడు సురేష్.

## 8

"నీ సమర్థతకి సంతోషించాగానీ మాధురీ! యిల్లుమారుతున్నానని చెప్పొద్దా? వీడితో చెప్పేదేమి టనుకున్నావా?" తాంబూల చర్వణంచేస్తూ మంచం మీదున్నాడు, సురేష్. క్యాంప్‌నించి వచ్చేప్పటికి, యింటి అద్దె చెల్లించకుండా చెక్కేశానని, యింటామె సామానుక్కపింది ఒకనెల అద్దె లాక్కున్నది. నోటీసిచ్చి అద్దెచెల్లించియిల్లువదలాలీ." నవ్వుతూనే వున్నాడు.

ఇందరితే మీరు దయచేస్తున్నట్టు అనుకోలేదు ఆఫీసరుగారూ అద్దెకున్న మొదలెట్టి రెండు నెలలైంది, ఖాళీచేయమనే పూదర పెడుతుంటే, నోటీసు ఆమే యిచ్చిందని అనుకున్నాను, మీకు యిబ్బంది అవుతుందని. ఆమె అద్దెలాగుతుందనీ అనుకోలేదెప్పుడూ. ఆఫీసుకి ఆట్టె వెళ్తున్నాను గా. మధురం వచ్చి వెళ్లిందే. ఇల్లా లా మీరేభరిస్తున్నారన్నాడు. సివిల్ మారేజ్ చేసుకున్నాము అని చెప్పింది. అని తమలపాకు చుట్టి పంచదారచల్లి నోట్లో పెట్టుకున్నది.

కిట్టు నీకు చదరంగం వచ్చునన్నమాట. నవ్వు ఖిలాడీవే, ఆలోచించి పావు జరపలేదు. నీగుఱ్ఱం చచ్చింది. దానికి వెనకాల కాపలా యేదీ? అన్నీ భరిస్తుంటే ఒక్కడికే ఖర్చులక నీ కోసం వెళితే నీకే యెందుకందాను? దాన్ని ఒట్టి అయినా అవన్నీ కల్లలు అని తెలలేదూ? యే మేరేజ్ జరిగిందని తేలినా వేధురం ఆస్తి చేయిజారిపోతుంది. అలా వీలు నామా వాసాడామె భర్త, యెన్నిసార్లాంచిందేం. ఆ స్లెట్లా కనుక్కున్నాదీ, మకాం మార్చాపుగా. మీఅమ్మవచ్చి వెళ్లినట్టుందే. పెటకం పెట్టిందీ? నన్ను గురించి ప్రచారం చేసింది చాలక, నేనాడుతున్నాననీ నాఆట కట్టించాలనీ, తన దాయాదుల పిల్లల్నా మీదికి జరిపింది. యేదోలే సమర్థుడినీ అని టెంపరరీజాబ్ చూపిస్తే మరొక పావు. ఇలాయెన్ని పావులున్నాయి? "ఈమాటెవర్ని పెట్టుతుందీ? యేం చేయలీ అని సీలింగ్ వంకచూస్తున్నాడు.

తేతతమలపాకులు కారంలేకుండా తీయగా వుంటే మాధురి మళ్లా తమలపాకులు చీల్చి చుట్టి నోట్లో పెట్టుకున్నది. వక్క

తక్కువైందని వక్కపొడి వేసుకున్నది, సురేష్‌ని గమనించ లేదు.

" మీరు రిలీఫ్‌వర్క్ అని వూరికెళ్ళి వారమైంది. అప్పుడే మరొాడు సార్లొచ్చింది మధురం, మనసుంటె యింటికిమార్గం అదే. తెలుస్తుంది, మిమ్మల్ని రాకుండా చేస్తున్నానని అనుమాన పడి వచ్చింది. మీరామె యింటికి వెళ్తూనేవుంటే అనుమాన పడడు. " అబ్బ! నువ్వెళ్లి ఆమెవద్దేవుండు. అద్దె మిగులుతుంది. గుడిగంట వినలేక చస్తున్నాను. నువు బిందె పట్టుకుని నీళ్ళకోసం వెళ్లడం బాగాలేదు. మధురం వున్న భాగానికి కొళాయి వున్నది, ఆమెకు తిప్పటావుండదు. ఆమెకు వంటరాదు, అన్నీ మాడ్చేస్తుంది, వుప్పు యెక్కువ, నువ్వు వండితే అందరంతిందాము, నీవంట చాలాబావుంటుంది. రుచి గా చేస్తావు, మాయిద్దరికి వడ్డింతువుగాని. " అని వక్కగా చూసి మంత్రితో షా పెట్టినట్టు నవ్వుతూ అటుతిరిగి పడుకున్నాడు సురేష్.

నోరుదెరిచి అలాగే ఉండిపోయింది మాధురి.

" అంహాం! " అన్నది. అతని తత్త్వం అర్థమైంది.

9

"యేమ్మా! చాలాతీసేశావే, చితీ చింతా అవి వున్నాయి చితి చచ్చినబొందిని కాలిస్తే, చింత జీవమున్న బొందినేకాల్చే స్తుంది, నాతో చెప్పమ్మా, తండ్రిననుకో." అన్నాడు పూజారి.

చెప్పేందుకేం లేదు బాబుగారూ? కడుపు చించుకుంటే కాళ్లమీద పడుతుంది. దేవుడితోనే మొరపెట్టుకోవాలి, పెట్టుకుంటాను, విన్నా వినక పోయినా. " గొంతువటికి మాటపెగలక మింగేసింది మాధురి.

" అలా నిరాశపడకమ్మా ! నమ్మిన చెడినవారూ లేరూ. వింటాడు, వింటాడు యెంతమంది మొరలైనా వింటాడు. నీ మొరా నామొరా ఒక్కసారే ఆలకించాడుగదా చూడు. రాబడి పోయిందే పిల్లవాడి చదువాగి పోతుందేమో. మళ్లా అద్దెకొచ్చే వారెలాంటి వారొస్తారో, నెలనెలా టంచన్‌గా అద్దె అందుతుందో లేదోనని అఘోరిస్తుండగా, దేముడు పంపినట్టు నువు అద్దెకొచ్చావు తల్లీ ! మూడు నెలలూ బయానాగూడా యిచ్చావు. అదంతా దేవుని మహిమే అని నమ్మాను తల్లీ ! చెప్పు, ఇతరులతో చెప్పుకుంటే సగం చింత తీరిపోతుంది. " అనిఓదార్పుగా అన్నాడు.

" నాసంగతి చూచాయగా వినేవుంటారుబాబూ! దాచినా దాగదు. సంఘవిరుద్ధంగా సెట్టుకురావటం కష్టమే. పొరపొచ్చాలు లేకుండా అన్యోన్యంగా వున్నాంగదా అని సరిపెట్టుకు పోతుంటే, మరోఆట మొదలెట్టారు. చూస్తే తనతల్లినీ యేడిపించినట్టే అర్థమైంది. అది నామీద అభిమానమని అపోహకు లోనైనాను. మోసపోయినట్టే తేలింది. ఇంకాపూబిల్ కి దింపుతున్నారు. తప్పించుకోవాలి, లేదా ఆయన ఆటకట్టించ గలగాలి. ఆవుద్యోగం ఒకటి ఆయనకు చాలా ధీమా నిస్తున్నది. " అని మొహాన చేతులుంచుకున్నది.

"ఊరుకోమ్మా! యేదన్నా భ్రమకు లోనైనావేమో. ఇది అంతటా జరిగేదే. నీవే గెలుస్తావు. రా! ప్రసాదం యిచ్చి, శఠ గోపురం పెడతాను' అని గుడిలోకివెళ్తున్న పూజారి నమసరిస్తూ మాదురి చేతులు తీసేసి 'భ్రమకాదు" అని యేమన్నాడో ఆఫీసరు వివరించింది మాధురి.

## 10

సురేష్‌కి అన్నివేపులనించీ షహ్ వస్తున్నట్టు అనిపించింది. చదరంగం ఆడుతున్నట్టే వున్నది. కారు రిపేర్ ఖర్చులు తడిసి మోపెడైనై. వేరే జిల్లా బదిలీ చేసేట్టున్నారు. యల్లైసీ ప్రీమియం కట్టాలి, డాక్టర్ బిల్, తనవారికి డబ్బు అందించాలి కాంపెన్‌సేషన్ కింద యిస్తూవుంటాడు. సూట్లన్నీ పాతవైనై కొత్త దుస్తుల బిల్ శాసన సభ్యులతో వైరం. లంచం బట్టాడనీ ప్రజల గోడు వినడం లేదనీ కేసు బనాయించారు. పిటీషన్ పెట్టారు. ఖర్చులు తగ్గించాలి. మాధురుని నేర్పుగా వాళ్ళ దాయాది వద్ద వుండేట్టు చేయాలి. తన పావులు జరగడంలేదు. ఎత్తులు గుర్తు రావటంలేదు. పిల్లల చదువులకి చిన్నచదువులే అయినా డబ్బు హరించుకు పోతున్నది. వదివేలు యేమూలకీ చాలటంలేదు.

మధురం గట్టిపే డబ్బు దగ్గిఱ చాలానిక్కచ్చి, ఇదివరకు వడ్డీకి అప్పు యియ్య అంటే యిచ్చేది. ఇప్పుడదీ లేదు. ఐవేజు అందలేదు అంటున్నది. ఖర్చులు చూపుతుంది. తనవాళ్ళకివ్వడానికెక్కడిదో?

ధైర్యం కూడగట్టుకుని లేచాడు ఆఫీసరు. 'మాధురీ" అని

తీయగా పిలుస్తూ యింట్లో కొచ్చాడు. బుద్ధిమంతునిలాగా వినయశీలిలాగా అభినయించాడు.

"నీ చిన్ని బీరువాలో యెంతున్నది? అప్పుగా నే యిప్పుమళ్లా తీర్చేస్తా, తాలాలేవీ?

'యేం లేదండి. అంతా ఖర్చయిపోయింది, బాంక్‌లో డబ్బు వేస్తుంటే, తీసుకునేందుకుంటుంది క్రెడిట్ యేదీ, పిల్లలకన్నీ కొన్నాను స్కూల్ తీశారు, మధురానికి మీరంటే చాలా అభిమానమేనే, ఆమె దగ్గర చాలావుంది, కారు కొనుక్కోబోతుంరని విన్నాను- ఆమె ఇవ్వదా అవ్వు? మారుతీ డీలక్స్ అంటే వెలగలదే అని అర్థం?'

'ఇవ్వదు, నీకు హక్కులేదు అనినవ్వుతుంది కట్టుకుంటేనే ఇస్తుందిట" అని నవ్వాడు, అభినయించాడు

'పోనీ అవని చేయరాదూ? లాభసాటిగా వుంటుంది

'నాకామె మీద లేదు"

మనిషిమీద భ్రమ లేకుండానె డబ్బు అప్పుగాగూడా యివ్వకపోయినా ఆమె కోసం వెల్తారా? నమ్మదగిన మాటేనా?

అమె మొహం కంట్రోల్ చేసుకోలేక టిక్‌చేసి లాంగదీసింది నాదేం పోయిందీ అనుకుంటాడు మగాడు" అని ఇంకా నవ్వాడు

'నన్ను గురించీ మీఅమ్మగారితో ఇలాగే చెప్పి వుండాలి ఆమె నమ్మిందేమేకనీ, నిజం తెలియదేమో కానీ నేను మరొకతిని చూసుకుంటే, లక్షణమైన సంబంధం చేయాలని ఇప్పటికీ సంబంధాలు చూస్తునే ఉన్నారుట మీ అమ్మ"

52238
శ్రీకాకుళం



"యెవరు చెప్పారూ" అని దీర్ఘం తీశాడు- ఆ టాపిక్ మార్చాడు

నా దాయాది చెప్పింది నన్ను పెళ్ళిపొమ్మంది, తనకు నిశ్చయం చేస్తారుట, అది మంచి సంబంధం చేసుకోవాలి'

ఇపుడెట్లా నువ్వు, యెదుగుతున్న పిల్లలూ" అని పకపకా నవ్వుతూ సోఫాలో కూచుని తల ఆన్చి చేతులు వెనక్కేశాడు

నేను తొలగిపొతా వ్రాసిస్తా, నా చేతుల్తో సెనె చేస్తా'

ఇవ్వాడేనా అని ఇంకా నవ్వాడు కళ్ళు మూసుకున్నాడు

ఇప్పుడే అంటుండ మాధురి వంటింటిపేపునుంచీ మధురం చక్కగా అలంకరించుకుని వచ్చింది. వీధిలోంచి పెళ్లిచేసే బ్రాహ్మలు యిద్దరు వచ్చారు మంగళ వాయిద్యాలు వాయించే వాళ్లొచ్చి వరండాలో కూచుని తూతూ, ఢంఢం అంటున్నారు. వంటామె, వంటాయనా పాత్రలూ, గరిటెలూతెచ్చి వంటింటిలో వంట మొదలెట్టారు, అయిదుగురు వృద్ధ దంపతులువచ్చి చాప మీద కూచున్నారు. పూల దండలూ, సూత్రాలూ, నల్లపూసలూ గుచ్చిన చేరూ పళ్ళెంలోవుంచారు. సురేష్ సందడికి కళ్ళువిప్పి కూచునిచూసి, నవ్వాడుగానీ, తెల్ల గాపాలిపోయినాడు. కలయో వైష్ణవమాయయో అన్నట్లుచూశాడు. గోడవేపు చూశాడు గోడ గడియారం, దానికిందగా వేలాడుతూ చదరంగం బల్లా కనిపించాయి. ఇంకా చదరంగ మాడగల వారున్నారన్నట్లు యిద్దరు లాయర్లు సూట్ కేసులు పట్టుకుని లోపలికొచ్చి దర్జాగా కుర్చీల్లో కూచున్నారు.

"దీనికీ ఆట బాగానే వచ్చే! యెవరు నేర్పారో! బలే ఎత్తు

వేసింది. షా అని తన ఆట కట్టించింది" అనుకున్నాడుసురేష్ తేరుకుని "స్నానం చేసి వస్తా" అని లేచాడు. తువాలు, లుంగీ అందుకున్నాడు. దొడ్లో బావివేపు వెళ్లాడు. ఐపులేడు.

## 11

భయపడకు తల్లీ! వచ్చి తీసికెళతాడు. దూరానికి బదిలీ చేశారు. నువ్వెళ్ళిపోతే యెలాగా అని చూస్తున్నాను" అని వూరడిస్తూ నవ్వాడు పూజారి.

ప్రకాశం జిల్లాలో ఉన్న కొడుకుని చూడబోయింది తల్లి కనకమ్మ మర్యాదలు ఘనంగా జరిగినై.

మాధురి వంటాయనకన్నీ అందించింది. గిన్నెలూ, చెంబులూ తోమి కడిగి బోర్లించింది. బియ్యం కడిగి పడేసి బుట్ట అందుబాటులో ఉంచింది. కూరలు తరిగి యిచ్చింది. అందరి భోజనాలయాకే తాను తిన్నది. పిల్లలు మర్యాదగా జవాబులిచ్చారు. దూరంగా తిరిగారు.

తీరుబాటు సమయంలో కోడల్ని గజేంద్రమోక్షం చదవమన్నది. విశాలంగ నవ్వుతూ తీయగ మాట్లాడుతూ ఔదార్యం వెల్లడించింది. నాకే పట్టింపులూ లేవు. సురేష్ నాతో యేమీ చెప్పిచేయడు. ఇది నా యిల్లు అనుకుని నువ్వక్కడికొచ్చి, యిల్లు దిద్దుకు పోవాలి. వంటామె అన్నీ యెత్తుకు పోతున్నది నాకు వోపికసన్నగిల్లింది. మూడో కోడల్ని తెచ్చుకోలే కనకం అంటున్నారు నాతోడికోడళ్లు. నువ్వు సవ్యంగ పిలుస్తే ఎందుకు రాదూ? పోనీ నువ్వే వెళ్లి తెచ్చుకో" అని తీయగ నవ్వింది

"పెద్దయెత్తే వేసింది అత్తగారు! అనుకున్నది మాధురి. లా ప్రకారం నీకేమీ రాదని మీ తమ్ముడు లాయరు ధర్మారావు చెప్పారండి. ధర్మశాస్త్రప్రకారం ఏమీ జరగలేదు. సాంఘికాచారం పరికారం వేడుతలూ లేవు మీ అబ్బాయి ఇంకా పదవీ విరమణ, లేదా ఉద్యోగ విరమణ చేయలేదు ఇప్పటికీ అందం డబ్బూవున్న ఉద్యోగస్తురాలిని చూడగనే "నాకట్టాటిది అండితే పెళ్ళి చేసుకుంటా" అని నవ్వుతారు ఇప్పుడలాంటి ఉద్యోగస్తురాళ్లు చాలమంది ఉన్నారు మీరూ, మీ అబ్బాయిని వొప్పించి పెళ్ళి చేయండి మిమ్మల్ని చూస్తే చాలా భయం" అని నవ్వి ఆవలించి పడగ్గదిలో దూరి తలుపేసుకున్నది మాధురి

ఇంక తన యెత్తులు గెలుపుకు దారితీయవని తెలుసుకుని చింతించింది కనకమ్మ

— ౦ —